www.prajapakasham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 23 | జూన్ | 2025
పేజీలు : 6

## పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ




సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

2 లో

# రెవెన్యూలో ఆగని అవినీతి..!



2 లో

-రైతులకు తప్పని తిప్పలు

-అవినీతి దందాకు బలవుతున్న చిరుద్యోగులు

## ఎందుకో ఉదాసీనత

-అనుమతి లేకున్నా 'నారాయణ'పై చర్యలేవి..?

-ఏఐఎస్ఎఫ్ ఆందోళన




ప్రజాపక్షం/ఖమ్మం : విద్యాశాఖ ఎందుకు ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందో అర్థం కావడం లేదు. విద్యాశాఖ తీరు కారణంగా ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీ మూడు పువ్వులు ఆరు కాయలన్నట్లుగా వర్ధిల్లుతుంది. అనుమతి లేకుండానే పాఠశాలలు నిర్వహిస్తుంటే పట్టించుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించి అనుమతి లేని

మిగతా 2లో..

## అర్హులైన పేదలు ఆందోళన చెందొద్దు



-మంత్రి పొంగులేటి

- ఏదులాపురం మున్సిపాలిటీలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: అర్హులు ఆందోళనచెందవద్దని దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారపౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురంమున్సిపాలిటీలో ముమ్మరంగా పర్యటించారు. ఇందులో భాగంగా నాయుడుపేట జంక్షన్ వద్ద రూ.4కోట్లతో ఖమ్మంమహబూబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండలో ఖమ్మంసూర్యపేట ఆర్అండ్‌బిరోడ్డు నుండి శ్రీ యోగానందసాయి ఆశ్రమం , చల్లపల్లి గార్డెన్ వరకు రూ.కోటీ 50లక్షలతో నిర్మించనున్న బి.టిరోడ్డు నిర్మాణ

మిగతా 2లో..

## అవినీతికి నిలయంగా తహసీల్దార్ కార్యాలయం




ప్రజాపక్షం/బూర్గంపాడు : అవినీతికి కేరాఫ్‌గా మారిన బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంపై గతంలో ఉన్న తాధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా శనివారం ఏసీబీ అధికారుల దాడుల్లో పట్టుబడిన

మిగతా 2లో..

-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

-డిజిటల్ చెల్లింపులు పరిశీలిస్తే తేలనున్న అవినీతి బాగోతం

-వర్గ పోరుతో సతమతం

# రెవెన్యూలో ఆగని అవినీతి..!





ప్రజాపక్షం/ఖమ్మం : ఒకప్పుడు అవినీతికి కేరాఫ్‌గా నిలిచిన రెవెన్యూ శాఖలో గతంతో పోల్చినప్పుడు అవినీతి తగ్గిందన్నది వాస్తవం. క్షేత్ర స్థాయి నుంచి మొదలయ్యే అవినీతికి బ్రేకులు పడిన తహసీల్దార్లు కొందరు ఇప్పటికీ అవినీతి వారసత్వాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. కాక పోతే ఇందులో కొందరు దొరికి అవినీతి అధికారులుగా ముద్ర వేయిం చుకుంటున్నారు. ధరణి, భూ భారతి ఇలా ఎన్ని చట్టాలు రూపొందించ బడిన భూ సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం లభించడం లేదు. ఏదో ఒక సమస్య రైతులను వేధిస్తూనే ఉంది. వీటి పరిష్కారం కోసం రైతులు అధికారులను ఆశ్రయిస్తే రకరకాల కొర్రీలు పెడుతున్నారు. ఇది మా పరిధిలో లేదంటూ మొదలై రకరకాల చర్చల తర్వాత అధికారులకు ఎంతో కొంత ముట్టజెపితే తప్ప పరిష్కారం లభించడం లేదు. అవినీతి సొమ్ము సమర్పించిన తర్వాత కూడా పని చేయకుండా ముప్పతిప్పలు పెట్టే అధికారులు చాలా మంది ఉన్నారు. విసిగిపోయి అవినీతి నిరోధక శాఖాధికారులను బాధితులు ఆశ్రయించినప్పుడు మాత్రమే బాగోతం బయటపడుతుంది.

**బలపడుతున్న చిరుద్యోగులు...**

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత అవినీతి అధికారులు లంచం తీసుకునేందుకు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డిజిటల్ పేమెంట్స్ సైతం తీసుకోవడం లేదు, పాసుపుస్తకాలలో విస్తీర్ణం , సరిహద్దు సమస్యలు, పేరు మార్పు, వారసత్వ భూ హక్కులు ఇలా ఏది కావాలన్న ఎంతో కొంత ముట్టజెప్పక తప్పని పరిస్థితి. ఈ పరిస్థితులలో అధికారులు కొందరు లంచం డబ్బులు తీసుకునేందుకు చిరుద్యోగులను వినియోగిస్తున్నారు. అందుకే ఇటీవల కాలంలో చిరు ద్యోగులే అవినీతి నిరోధక శాఖాధికారులకు ఎక్కువగా పట్టుబడుతు న్నారు. తీసుకుంటే ఒక బాధ, తీసుకోక పోతే మరో బాధ అన్న చందంగా తయారైంది చిరుద్యోగుల పరిస్థితి. శాస్త్ర సాంకేతిక పరి జ్ఞానం ఎంత పెరిగినా భూ సమస్యలకు పరిష్కారం లభించక పోవ డంతో అధికారుల చుట్టు తిరగక తప్పని స్థితి. సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యకు పరిష్కారం చూపుతుంది. భూ రికార్డులకు వాస్తవ పట్టాదారుల విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయి. సర్వే నెంబర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నాయి. పట్టాదారు పాసుపుస్తకంలో ఉన్న సర్వేనెంబరుకు సాగు చేసుకుంటున్న భూమికి పొంతన కుదరడం లేదు. ఇటువంటి సమస్యలే అవినీతి అధికారులకు వరంగా మారు తుంది. నిన్నటి బూర్గంపాడు, అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయాల్లో జరిగిన ఘటనలు బయటపడినవి మాత్రమే. బయటకు పొక్కని అవినీతి లీలలు ఎన్నో.

# ఎందుకో ఉదాసీనత

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేసినా విద్యాశాఖాధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నిబంధనలను పట్టించుకోకుండా పలు పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లో నిబంధనలు మచ్చుకు కూడా కానరావడం లేదు. నారాయణ విద్యా సంస్థకు ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు పాఠశాల నిర్వహణకు ఎటువంటి అనుమతి లేదు. అయినా యధే చ్ఛగా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు ఫిర్యాదులు అందినా విద్యాశాఖ పట్టించుకోవడం లేదు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాల చేతుల్లో విద్యాశాఖ కీలు బొమ్మగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు పాఠశాలల్లో క్రీడా స్థలం లేదు. చిన్నారుల విషయంలో కనీస రక్షణ చర్యలు లేకుండానే వందలాది మంది విద్యార్థులతో పాఠ శాలలు నిర్వహిస్తున్నారు. అసలు జిల్లా విద్యాశాఖ పనేంటి, ఈ శాఖలో అధికారులు పని చేస్తు న్నారా అంటే లేదనే సమాధానమే వినిపిస్తుంది. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అనుమతి లేని పాఠశాలలను మూసివేయడంతో పాటు నిబంధనలకు లోబడి నిర్వహిం చని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అర్హులైన పేదలు ఆందోళన చెందొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పనులకు, గుదిమల్ల వాటర్‌ట్యాంక్ నుంచి బోడగుట్ట డొంక వరకు రూ.కోటి21లక్షలతో నిర్మిం చనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డారు...సంవత్సరంన్నర కాలంగా సంక్షేమం, అభివృద్ధిని సమానంగా అమలు చేస్తున్నామ న్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటనన్నారు. రేష న్‌కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురంమున్సిపాలి టీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎస్‌ఈ యాకోబ్, ఇఇ వి.యుగంధర్, ఆర్డీఓ. నరసింహారావు, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మంత్రిక్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బండి జగదీష్, అజ్మీర అశోక్‌నాయక్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు రానేరు యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ

ప్రజాపక్షం/సత్తుపల్లి: పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. సిపిఐ వేంసూరు మండల మూడో మహసభ రామలక్ష్మి , రంజాన్ బి, మారయ్యల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా సిపిఐ జెండాను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసిం హారావు ఆవిష్కరించారు. ఈ మహసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని, బడుగు, బలహీన వర్గాలు, పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని ,దేశ ప్రజలు, పేద ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, ధరల పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడు తుంటే, యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని కామ్రేడ్ భాగం విమర్శించారు. రైతుల పట్ల, వ్యవ సాయ కూలీల పట్ల, కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, దేశ ప్రజల పట్ల అభిమానం లేని మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే మతఛాందసవత శక్తులకు వంత పాడుతున్నారని ఆయన విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతు న్నారని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్ల బ్యాంకు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల మీద పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గాన్ని, రైతు రంగాన్ని, మహిళా రంగాన్ని, యువతకు ఉపాధి కల్పించడంలో ఈ మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలు అమలు చేసి నప్పటికీ ఇంకా అనేక హామీలు అమలుకు నోచుకోవడం లేదని ప్రజల్లో వ్యతిరేకత రాకముందే ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టా లని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లా డారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి యోబు, పిల్లి భాస్కర్, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్ బి, యం. రామలక్ష్మి , ఎస్ కే లాల్, మహ మ్మద్, లోక వెంకటేశ్వర సామ్రాజ్యం, వెంకటమ్మ, అజయ్, వెంకటేశ్వ రావు, పిల్లి బుచ్చాలు, సత్యవతి, పిట్ల వెంకటేష్, అంజమ్మ, తుమ్మల శీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పగలగొట్టిన
# గుర్తుతెలియని దుండగులు

-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై

-అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం







ప్రజాపక్షం/వైరా: వైరా మండలం సిరిపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్ర హాన్ని పగులగొట్టారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరు కొని విగ్రహాన్ని పగులగొట్టిన దుండగులను శిక్షించా లని ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామా రావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్ర హాన్ని పగులగొట్టిడం దుర్మార్గమని, విగ్రహాన్ని పగులగొట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానని తెలిపారు.

## అవినీతికి నిలయంగా
# తహసీల్దార్ కార్యాలయం

(మొదటిపేజీ తరువాయి)

టైపిస్ట్(కంప్యూటర్ ఆపరేటర్) అవినీతి గురించి ఉన్నతాధికారులకు తెలిపినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ కార్డులు మంజూరి కోసం దరఖాస్తు చేసు కున్న అనే మంది లబ్దిదారుల నుండి ఫోన్ పే ద్వారా సైతం లంచాలను తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా కార్యాలయంలో జరుగుతున్న పలు పనులకు సైతం పలువురు అధికార, ప్రైవేట్ సిబ్బంది లబ్ధిదారుల నుండి నగదును దండుకుంటున్నారనే ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపితే వీరి అవినీతి మరింత బయటపడుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అదే విధంగా కార్యాలయంలో నిరం తరం ప్రైవేట్ వ్యక్తులు ఉంటు పలు పనులను చేయిస్తున్నారని, ఇది అంతా గతంలో ఇక్కడ పని చేసిన అధికారులు మళ్లీ ఇక్కడికి పదోన్న తిపై వచ్చిన తరువాతనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో వర్గ పోరుతో వచ్చిన తహసీల్దార్‌లకు సైతం వారు కొరకని కొయ్యగా మారుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇలా ఉన్న నేపథ్యంలో ఒక్కసారిగా తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడితో టైపిస్ట్(కంప్యూటర్ ఆపరేటర్) పట్టుబడటంతో అందరు ఉలిక్కి పడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులను అధికారులు వ్యక్తి గతంగా ఏర్పాటు చేసుకోవడంతో కార్యాలయంలో మరింత అవి నీతి జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆదివారం బూర్గంపాడు డిప్యూటీ తహసీల్దార్‌గా విధులను నిర్వహిస్తున్న రామ్‌నరే ష్‌ను బదిలీ చేశారు. వర్గ పోరుతో సతమతమౌతున్న కార్యాలయంలో పూర్తి స్థాయి ప్రక్షాళన జరిగితేనే కార్యాలయంలో ప్రజలకు మేలు జరు గుతుందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# అందరికీ పట్టంది నీకెందుకు..?

-నీ సంగతి చూస్తా

-ప్రజాపక్షంకు ప్రధానోపాధ్యాయుని బెదిరింపు

ప్రజాపక్షం/ఖమ్మం : నేను ఏమి చేసినా ఎవరు మాట్లాడరు. ఉన్నతాధికారుల దగ్గర నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అంతా నా చెప్పు చేతల్లో ఉంటారు. అందరికీ పట్టంది నీకెందుకు నీ సంగతి చూస్తానంటూ రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కారేపల్లి ప్రజాపక్షం విలేకరిపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. గతంలో శ్రీనివాస్ వృత్తిరీత్యా చేసిన తప్పిదాలను ప్రజాపక్షం వెలికి తీసింది. ఫోక్సో కేసులో నిందితునిగా ఉన్న ప్రధానోపాధ్యాయునిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఉన్నతాధికారులను ప్రజాపక్షం ప్రశ్నించినందునే ఆయన ప్రజాపక్షం విలేకరిని బెదిరిస్తున్నాడు. శ్రీనివాస్ అవినీతి అక్రమాలకు అంతు లేకుండా పోతుంది. ఈ ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ పోస్టు ఖాళీగా ఉండడం అంతా తానై శ్రీనివాస్ వ్యవహరిస్తుండడంతో ఆయన అవినీతికి అడ్డులేకుండా పోతుంది. శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ




**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**
**-ఘనంగా పట్టణ 6వ మహాసభ**

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ఖమ్మం త్రీటౌన్ ఏరియా ఆరవ మహాసభ ఆదివారం జెట్టి రంగారావు ప్రాంగణం (గోల్డ్ కాంప్లెక్స్ గాంధీచౌక్ )లో భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సురేష్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ పెరిగిందని ముఖ్యంగా ఖమ్మం నగర జనాభా గణనీయంగా పెరిగి ఐదు లక్షలకు చేరుకుందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడం లేదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనోపాధి కోసం ఖమ్మం నగరానికి వలస వచ్చారని వలస వచ్చిన వారికి ఉపాధి కల్పనలో సైతం ప్రభుత్వం వైఫల్యం చెందిందని సురేష్ తెలిపారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు ఉండి ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇంటి పథకానికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చాలా కాలంగా పట్టణంలో నివాస స్థలాల పంపిణీ జరగలేదని నివాస స్థలం లేని పేదలందరికీ నివాస స్థలాలను తక్షణం పంపిణీ చేయాలని కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను పేదలకు నివాస స్థలాలుగా పంపిణీ చేయాలని సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది శత ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుందని ఈ దేశంలో కార్మికులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలోనూ సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సిపిఐ శత సంవత్సర ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ 26న ఖమ్మంలో జరుపుకోనుందన్నారు. ఈ సందర్భంగా 20 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహాసభల్లో ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లైమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యం, త్రీటౌన్ కార్యదర్శి నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**-ముఖ్యమంత్రి, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. రైతుభరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా వి. వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ అల్లిపురంలో రైతులతో కలిసి సంబురాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యరగర్ల హన్మంతరావు, రావూరి సైదబాబు లు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రూ. 21వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రైతు భరోసా నిధులను కూడా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ఇప్పటి వరకు తొమ్మిది ఎకరాల లోపు రైతులకు రూ. 8 వేల కోట్లు జమ చేసిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతుబంధు, రైతు భరోసా పథకం క్రింద రూ. 12వేలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. సాగుకు రైతులు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు సంక్రాంతి నాగేశ్వరరావు, వెనిగళ్ల సత్యనారాయణ, పత్తిపాటి వీరయ్య, వడ్డేపూడి మల్లేశ్వరరావు, కర్రి ముత్తయ్య, పిల్లిశళ్ల శ్రీను, గుండె ఆదినారాయణ, వెనిగళ్ల నాగేశ్వరరావు, సామినేని రామారావు, మామిళ్లపల్లి నాగేశ్వరరావు, రావూరి నాగరాజు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, మండలపు రవి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజస్థాపనే లక్ష్యం





**- టూటౌన్ సిఐ బాలకృష్ణ**

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** మాధకద్రవ్య రహిత సమాజస్థాపనే లక్ష్యంగా ప్రజలు, యువత కలిసి రావాలని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ బాల కృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక కవిత డిగ్రీ కళాశాలలో రేవతి సెంటర్‌కు చెందిన యువతకు అంతర్జాతీయ మాధకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తుపదార్థల అలవాటు మెదట సరదాగా ప్రారంభమై తరువాత మత్తుకు బానిసలను చేస్తుందన్నారు. గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత నేడు నిషా కోసం గంజాయి, మాధకద్రవ్యల భారిన పడి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. దీనిని కట్టడిచేసి అంతచేసే లక్ష్యంతో పోలీసు కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణ నియంత్రించేందుకు నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారు డి ఎడిక్షన్ కేంద్రాలలో చేరి సాధారణ స్థితికి రావాలన్నారు. విద్యార్థులు, యువత మాధకద్రవ్యల భారిన పడకుండా ఉండేందుకు, వాటివలన కలిగే దుష్ప్రబావాలపై అవగాహన కలిగించేందుకు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరి హత్య

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఛత్తీస్‌ఘఢ్‌లో మావోయిస్టులు మరోసారి తెగబడ్డారు. ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరిని హత్య చేశారు. బీజాపూర్ జిల్లా పామెడు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాంపురంలో ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. ఇందులో మాజీ మావోయిస్టు దేవయ్య అలియాస్ సందీప్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇన్ఫార్మర్లుగా మారి పోలీసులకు సమాచారం ఇస్తూ మావోయిస్టు ఉద్యమాన్ని దెబ్బతీస్తున్నారన్న ఆలోచనతో మావోయిస్టులు ఇన్ఫార్మర్లను హత్య చేస్తున్నారు. ఈ జంట హత్యలతో పామెడు ప్రాంతంలో అలజడి నెలకొంది.

# కేయూ దూరవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సెంటర్‌ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యూకేషన్ (గతంలో ఎస్‌డిఎల్‌సిఈ)లో 20252026 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పిజి, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక కాకతీయ యూనిర్సిటి పిజి కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి.గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ, బికామ్ జనరల్ , కంప్యూటర్స్, బిబిఏ, బిఎస్‌సి మ్యాథ్స్, బ్యాచ్‌లర్‌ఆఫ్ లైబ్రరిసైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పిజి కోర్సుల్లో ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హెచ్‌ఆర్‌ఎం, మాస్‌కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్‌వర్క్, ఎంకామ్, ఎంఎస్‌సి సైకాలజీ, ఎన్విరాన్మెంట్ సైన్స్, మాథ్స్, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఎంసిఏ, డిప్లమా, ఓరియంటేషన్ మొత్తం 43 రకాల కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా జూలై 10 వ తేదీ వరకు స్థానిక పిజి కళాశాల అధ్యయన కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక అధ్యయన కేంద్రంలోని కాని సెల్ నెంబర్ 8008811998 ను, కేయూ దూరవిద్య వెబ్‌సైట్ ఎస్‌డిఎల్‌సిఈ కేయూ. కో. ఇన్ లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. యూజిసి డిస్టెన్స్ ఎడ్యూకేషన్ బోర్డు, ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనిర్సిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

# ఇంటికో మనిషి శాఖకో బండితో కదలిరండి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఈ నెల26వ తేదీన పెద్దతండలో నిర్వహించనున్న సిపిఐ 14వ మండల మహాసభకు ఇంటికో మనిషి శాఖకో బండి చొప్పున కదలి రావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ మహాసభ ఉదయం తొమ్మిదిగంటలకు ప్రారంభం కానుందన్నారు. దీనికి పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు. కావున పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, 30వ డివిజన్ కార్యదర్శి బియ్యాల రాజు, 31వ డివిజన్ సహాయ కార్యదర్శి మేళ్లచెర్వు రవి పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళ నెరవేరుతుంది



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కళ నెరవేరుతుందని, మద్దులపల్లి మార్కెట్ ఛైర్మన్ భైరు హరినాథ్‌బాబు అన్నారు. ఆదివారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వెంకటగిరిలోని జంగాల కాలనీలో పెల్లూరి కవితకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అలాగే రెండు, మూడు, నాలుగు విడతల్లో అందుకు అనుగుణంగా ప్రణాళికలు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు త్వరితగతిని నిర్మాణాలు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి రూ.5లక్షల సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, సంగాని వెంకటేశ్వర్లు, పెల్లూరి బాబు, గంజాయి కృష్ణ, నాదినిపెద్ద పకీర్ పాల్గొన్నారు.

# సురక్ష ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఆదివారం సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో గుండాల వార్తా వేదిక ప్రెస్‌క్లబ్ సారధ్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రుద్రగౌతమ్ నరేష్ ఎండి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యం బాగుంటేనే అందరూ ఆర్ధికంగా బాగుంటారనే ఉద్దేశంతో సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రుద్రగౌతమ్ నరేష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 160 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, మేనేజర్ సైదులు, మాజీ జెడ్పిటిసి దొండపాటి రమేష్, పిఆర్‌వో నవీన్, ఆర్ఎంపిలు నర్సింహారావు, ఫార్మసీ సిబ్బంది ప్రేమ్, ఆసుపత్రి సిబ్బంది మున్ని, ఉమా మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ కారేపల్లి మండల 17వ మహాసభ

**-ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కూనంనేని, బాగం, దండి**





**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలం మాదారం గ్రామంలోని సిపిఐ మండల 17వ మహాసభ సోమవారం జరగనున్నదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్ర బాబు అన్నారు. ఆదివారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను కార్యచరణను మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. సిపిఐ కార్యకర్తలు ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల ఇంచార్జ్ రావి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, సిపిఐ నాయకులు పాపినేని సత్యనారాయణ, భట్టు సంగయ్య, రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఉపేందర్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గొర్రెల పెంపకం దారుల సంఘ మండల అధ్యక్షుడిగా ఉపేందర్. ఆదివారం ఖమ్మం పట్టణంలో రామకృష్ణ పంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల బహిరంగ సభ ను నిర్వహించారు. ఈ సభలో నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్ ను నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ నియామక పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తన మీద నమ్మకం తో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఆయన అన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వేంకటనర్సయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్, యాదవ్ సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, మల్లెబోయిన శ్రీనివాస్ రావు, మన్నె కృష్ణ, చిలకల భుషయ్య, బుర్ర నాగభూషణం, బాలిన కోటయ్య, నేతుల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ. 373.82 కోట్లు జమ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతు భరోసా వానాకాలానికి సంబంధించి ఇప్పటి వరకు రూ. 373.82 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3,53,794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ. 436,84,65,365 జమ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 3,26,349 మంది రైతులకు రూ. 373,82,71,666 లను రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన తెలిపారు.

## మంత్రి పొంగులేటికి సిపిఎం వినతి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు నాయుడుపేట పర్యటనలకు వచ్చిన మంత్రికిని కలిసి నాయుడుపేటలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రత్యామ్మాయం చూపించాలని కోరారు. ఈ సందర్భంగా బాధిత నిర్వాసితులు మంత్రి ఎదుట కన్నీటి పర్యాంతమయ్యారు. కూలీనాలి చేసుకుంటూ నివాసం ఉంటున్న తమ ఇండ్లను తొలగిస్తే సెంటు భూమి లేని తమెకెడిక్కి పోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరుడివిజన్‌కమిటీ సభ్యులు నందిగామ కృష్ణ, నాయకులు ఏటుకూరి సుధాకర్, షేక్ ఖాసిం, సునీల్, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

## సిఐటియు జనరల్‌బాడీ సమావేశం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో సిఐటియు మండల జనరల్‌బాడీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడారు...జూలై 9న జరగబోవు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వీరయ్య, తిరపయ్య, నాగమణి, పద్మ, పుష్ప, అరుణ, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నరసయ్య, సుబ్బయ్య, రమణ, నాగరాజు, పాషా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**




**ప్రజాపక్షం/మణుగూరుః** దేశంలో అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీనని,ఆ పార్టీలో కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలు పనిచేస్తున్నాయని వారి హక్కుల కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందన్నారు. ఆదివారం పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ కూనవరం ఎంసీ క్వార్టర్స్ పీవీ కాలనీ మూడు శాఖ సమావేశాలు, భావనకుంటలోని గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో అధికారం లేకున్నా 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగించామని, కార్మిక హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి కార్మిక హక్కులు సాధించుకున్నామన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం యూనియన్ కొమరయ్య నాయకత్వంలో పోరాడి కార్మిక సంక్షేమ హక్కులు సాధించుకోగలిగామని వారు గుర్తు చేశారు. ఈ నెల 26వ తేదీన మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో పట్టణ, మండల మహాసభ జరగనుందని, ఈ మహాసభకు కార్మికులు పెద్ద ఎత్తున కార్మికుల తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మి కుమారి, మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, ఉపాధ్యక్షులు రాంనర్సయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, ఆఫీస్ బేరర్ పుల్లారావు, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, అదర్ల సురేందర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, చింతల దశరథం, పోతుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

**బాంబె కాలనీ సిపిఐ శాఖ కమిటీ...**

కొయ్యడి శేఖర్ శాఖ కార్యదర్శి గూడూరు కృష్ణ, సహాయ కార్యదర్శి కమిటీ సభ్యులు కె. రవి, జి.సంతోష్, కె. నాగేంద్రబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**పివి కాలనీ మల్లారం సిపిఐ శాఖ కమిటీ..**

దాట్ల సందీప్ శాఖ కార్యదర్శి, రత్నం శివకుమార్ సహాయ కార్యదర్శి, కమిటీ సభ్యులు కొత్తపల్లి సందీప్ జి.శరత్, ఎండి. ఇమామ్ లనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**ఎంసి క్వాటర్స్ ఏరియా సిపిఐ శాఖ కమిటీ..**


ఈసం శ్రీనివాస్ శాఖ కార్యదర్శి, హుసేన్ సహాయ కార్యదర్శి, కమిటీ సభ్యులు కె. రవి, నక్క రాజేందర్, ఎం. పద్మావతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బాపనకుంట గ్రామ శాఖ కార్యదర్శి చల్ల కాంతారావు, గౌరవ అధ్యక్షులుగా చింతల దశరథం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

# యాదవులకు సముచితస్థానం కల్పించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర వహించిన యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు సముచిత స్థానం కల్పించాలని జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ, జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ , గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు మాట్లాడుతూ గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసి యాదవులకు గొర్రెల, మేకల పెంపకందారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమకూర్చిందన్నారు. గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. గత ఎన్నికల్లోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యాదవులు కీలక ప్రాత పోషించారని అటువంటి యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా మొండి చేయి చూపించారన్నారు. మంత్రి పదవులతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నామినెటెడ్ పదవులను యాదవులకు ఇవ్వాలన్నారు. గతంలో డిసిసిబి ఛైర్మన్‌గా యాదవులకు అవకాశం కల్పించారన్నారు. యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించకపోతే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకటనర్సయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్, పుచ్చకాయల వీరభద్రం, చిన్న మల్లేషం, పగడాల మధు, దుబాకుల శ్రీనివాస్, అల్లిక అంజయ్య, మల్లెబోయిన ఉపేందర్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/కరకగూడెంః** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కనీస గుర్తింపు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసు కోవాలని ఎన్ఎస్ఎఫ్ (నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రం లో విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల కోసం కనీస సౌకర్యాలైన క్రీడాప్రాంగణం, క్రీడా సామగ్రి, మూత్రశాలలు, అత్యవసర సేవలైన ఫైర్ సేఫ్టీ వంటివి పాటించకుండా అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యార్థుల తల్లితండ్రుల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని అన్నారు. ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉదాసీన వైఖరి మార్చుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని, లేదంటే నేతకాని విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమా లు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**రామా మెడికల్‌తో సంబంధాలు...**

కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యం పట్టణంలో గల రామా మెడికల్ ఈ బుక్‌స్టాల్‌తో సంబంధాలు పెట్టుకుని ఇష్టం వచ్చినట్లుగా అమ్మకాలు చేస్తూ అధిక రేట్లు వసూళ్ళు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**ఫీజుల నియంత్రణ కరువు : గోగు సాయి, ఎన్ఎస్ఎఫ్ యూత్ జిల్లా కార్యదర్శి**





ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం తూతు మంత్రంగా నిర్వహించి పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలలకు మేలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రైవేట్ పాఠశాల నిర్వహకుల ఫీజు దోపిడీ నియంత్రణలో విద్య శాఖ అధికారులు విఫలమయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి అధిక ఫీజు వసూలు, కనీస వసతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేసి వాటిపై చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యసంస్థలకు కట్టబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు మండి పడ్డారు. నకిలీ బ్రోచర్ల తోటి విద్యార్థులను తల్లిదండ్రులను తప్పు దోవ పట్టిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు అడ్మిషన్ల పేర్లతోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి దగ్గర ఉంచుకొని ఫీజు కడితే ఇస్తామని లేకుంటే ఇవ్వమని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినేలా నడుచుకుంటున్నాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి, విద్యార్థులను సమీకరించు కొని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

# వ్యవసాయ భూములకు సాగు, తాగునీరు అందించాలి

**-ఉత్సాహంగా అశ్వాపురం 20వ మండల మహాసభ**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా**




**ప్రజాపక్షం/అశ్వాపురం:** సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ భూములకు సాగునీరు త్రాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా అన్నారు. ఆదివారం అశ్వాపురం ఎడెల్లి శ్రీను, రాయపూడి రాజేష్, తెల్లం వెంకటరమణ అధ్యక్షతన జరిగిన మండల 20వ మహాసభల్లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ భూములకు నీరు అందించిన తర్వాతనే బయటకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రశ్నించే కమ్యూనిస్టులపై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని, దేశ సంపదను మోడీ అమిత్ షా దోచుకుంటున్నారని ఆరోపించారు. మావోయిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకుని మరి ఎన్కౌంటర్లు చేస్తుండటం, మరో పక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా ఎన్కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నంటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీం కోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్ళైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయితీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు నారాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సారెడ్డి పుల్లారెడ్డి, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సిపిఐ మండల నాయకులు అనంతనేనీ సురేష్, అనంతనేనీ శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్‌సాయి, కమటం సురేష్, అక్కెనపల్లి నాగేంద్రబాబు, దండి నాగేష్, సర్వ కృష్ణ, ఏడెల్లి కమలాకర్, చెలికాని శ్రీనివాస్, రెడ్డిబోయిన వెంకన్న, మల్లబోయిన లింగయ్య, తేజావత్ జయమ్మ, తురక అచ్చమ్మ, బెజ్జనబోయిన నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

**సిపిఎం నేత పోతినేని సుదర్శన్ రావు**



**ప్రజాపక్షం/కూసుమంచి :** అమెరికా అండదండలతో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేసి శాంతి నెలకొల్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కోరారు. ఆదివారం మండలం లోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, అమెరికా అండదండలతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇరాన్ పై దాడి చేసి పసిపిల్లలను, మహిళలను, వృద్ధులు అని చూడకుండా చంపేస్తూ ఉన్మాదంతో వ్యవహరిస్తోందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల నిలబడాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి. ఛత్తీస్‌గఢ్ లోని అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడానికి మావోయిస్టులు, ఆదివాసీలు, అడ్డుగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేస్తూ అమానుషంగా చంపేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మాజీ సర్పంచుల భారతి, తాళ్లూరి రవి, పాలేరు సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్, వీరబాబు, సాగర్, మాధవరావు, ముత్యాలు, ఉపేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా సయోనియర్ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లుపంచాయతీపరిధిలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సయోనియర్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జ్యోతిని కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాయిగీతిక ఫ్యాకల్టీతో కలిసి ప్రజ్వాలన చేశారు. ఇందులో భాగంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడారు...ఇంజనీరింగ్ విద్యలో ప్రతి విద్యార్థి నాలుగు సంవత్సరాల కోర్స్ అనంతరం మంచి ప్లేస్‌మెంట్ ఆఫర్‌తో బైటికి వెళ్లడం తమ కళాశాల గొప్పతనం అన్నారు. తమ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్యనందిస్తూ ప్లేస్‌మెంట్ కల్పించడం తమ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీన్ డాక్టర్ వి. సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ కె.రాజేష్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇన్చార్జులు హెచ్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ హరి ప్రసాద్, శ్రీకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు అభివృద్ధే నా ధ్యేయం



**పజాపక్షం/ఇల్లెందు :** పట్టణంలోని 8,500 ఇళ్లను క్రమబద్ధీకరించాలన్నదే నా తపనని, పదవులు ముఖ్యం కాదని, ఇల్లెందు అభివృద్ధే ముఖ్యమని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని జగదాంబసెంటర్‌లోని ఏక్తా హౌస్‌లో ఆదివారం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే కోరం కనకయ్య హయాంలో మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న మడత రమ, నేను మాజీ వైస్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు వారానికి మూడురోజులు హైదరాబాద్‌లో ఉండి ఇల్లెందు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.120కోట్లు మంజూరు చేయించామని, క్రమబద్ధీకరణకై జీ.ఓ.నెం.224కి అనుసంధానంగా జీ.ఓ.నెం.373 ఉత్తర్వులు అమలు చేస్తూ పట్టణ నివాసగృహాలను, వ్యాపార సముదాయాలను క్రమబద్ధీకరించాలని కోరారు. తొలుత పట్టణంలో 8వేల గృహ సముదాయాల క్రమబద్ధీకరించాలని తాము ఆనాటి ప్రభుత్వాన్ని కోరగా, సమాచార లోపంతో కేవలం 3000మంది దరఖాస్తు చేసుకున్నారని, సర్వే అనంతరం 11వందల ఇళ్లు క్రమబద్ధీరణకు నోచుకున్నాయని అన్నారు. ఈ విషయమై తాను ఇల్లెందు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియజేసినట్లు తెలిపారు. జేకే5ఓసీ మూసివేసిన సందర్భంగా ఆస్థలాన్ని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫారెస్టు స్కూల్ స్థలం కోర్టు సముదాయాల కోసం మంజూరు చేయించుకున్నారని, కానీ జిల్లాల విభజనలో ఆ కోర్టు ఇతర ప్రాంతాలకు బదిలీ అయిందని, ఇప్పటికైనా ఆ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తే ప్రతీ ఏటా తాము దసరా ఉత్సవాలను జరుపుకుంటామని తెలిపారు.. ఈ సమావేశంలో సీ.హెచ్.రమేశ్, కొర్లపాటి కిరణ్, మామిడి శివ, మునాఫ్, కోటగిరి రాజు, కోడి రాజేందర్, మేకల నగేశ్, బండి సతీశ్‌గౌడ్, బాణాల శ్రీను,ఏక్తా బృంధం తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎర్ర జెండానే అండ



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నూతన కార్యవర్గ సమావేశం సిరిపురపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత పత్తి మార్కెట్ యార్డు నిర్మించాలని, అర్హులైన నిరుపేదలకు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి సిఎస్సిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, పోనేకంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, గుండె పిన్ని మధుసూదన్‌రావు, వల్లమల్ల సామేలు, చిమట ముత్తయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, ఎస్‌కె చాంద్ పాషా పాల్గొన్నారు.

## సిపిఐ నూతన మండల కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/జూలూరుపాడు :** సిపిఐ జూలూరుపాడు 13వ మహాసభ స్థానిక ఎల్లంకి గార్డెన్‌లో నిర్వహించారు. నూతనంగా మండల కార్యదర్శిగా గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె నాగుల్ మీరాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు 25 మంది కార్యవర్గ సభ్యులను 71 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## గంగమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** గ్రామదేవత అయినా గంగమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులను ఉసిరికాయపల్లి గ్రామస్తులు తీర్చుకున్నారు. వర్షాలు మంచిగా పడాలని, పంటలు మెండుగా పండాలని యాదవ కులస్తులు ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లికి డప్పుల సందడితో ఎంతో సంబరంగా జరుపుకుంటారు. ఈకార్యక్రమంలో రెడ్డెబోయిన జగ్గయ్య, పచ్చిపాలా కృష్ణ, జలా పాపయ్య, ఉడుగుల వెంకటేశ్వర్లు, రెడ్డెబోయిన లింగయ్య, రెడ్డెబోయిన వెంకన్న, గణేష్, పోతురాజు రామారావు, పొడుగు శ్రీను, గుంపిడి నాగేశ్వరరావు, పటేల్, గుంటి రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**ప్రజాపక్షం/కారేపల్లి:** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యు వత భాగస్వామ్యం కావాలని కారేపల్లి ఎస్ ఐ గోపి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యం లో కారేపల్లి సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తగతంగానే కాకుండా కుటుంబం, సమాజం, దేశంపైన కూడా ప్రతి కూల ప్రభావాన్ని కలిగిస్తుందన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం







**ప్రజాపక్షం/వైరాః** మాదకద్రవ్యాలపై ప్రతిఒక్కరూ నిర్మూలనకు ఊహ కృషి చేయాలని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. దివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో డ్రగ్స్ పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడటం వలన జరిగే నష్టాన్ని ఆయన అక్కడ ప్రజలకు వివరించారు. ముఖ్యంగా తల్లి దండ్రులు, పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని, యువత మత్తు పదార్థాలకు బానిస అవద్దని అలా పిల్లలను డ్రగ్స్‌కు బానిస కాకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేవిధంగా చూడాలని ఆయన కోరారు. అనంతరం అక్కడున్న ప్రజలతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఆదివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరంలోని 47వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా బిఆర్ఎస్ నాయకుడు పిట్టల శ్రీనివాసరావు ఇటీవల కాలు శస్త్ర చికిత్స చేయించుకోగా వారిని అజయ్‌కుమార్ పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. 32వ డివిజన్‌కు చెందిన ఆకారపు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించారు. చంద్రయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస నగర్‌కు చెందిన వెంపటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మేడారపు నాగాచారిని పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రఘునాథపాలెం మండలం రేగుల చలక గ్రామానికి చెందిన కేతినేని వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. పువ్వాడ అజయ్‌కుమార్ వారి స్వగృహంకు వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపిపి కొట్టి వెంకటేశ్వర్లు మనవడు ప్రథ్యుమ్, మనవరాలు ప్రజక్త నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో మాజీ ఎంఎల్ఏలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, దిండిగల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్‌తో కలిసి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, వీరునాయక్, గుత్తా రవి, మాధంశెట్టి హరిప్రసాద్, నున్నా శ్రీనివాసరావు, తోట వెంకటేశ్వర్లు, నున్నా వెంకటేశ్వర్లు, చెరుకూరి భిక్షమయ్య, గొర్రె శ్రీనివాస్, కొర్లపాటి రామారావు, విజయ్‌రెడ్డి, పాపారావు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ప్రజాపక్షం చేర్పింపు








**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రతి అక్షరం ప్రజల కోసం అంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా అక్షర రూపం దిద్దుకున్న ప్రజాపక్షం దినపత్రిక సంవత్సర చందాల చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఖమ్మం నగరం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చేర్పింపు కార్యక్రమం జరుగుతుంది. ఖమ్మంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో 50 సంవత్సర చందాలను పూర్తి చేశారు. ఇంకా చేర్పింపు కార్యక్రమం కొనసాగుతుంది. ఖానాపురం హవేలి పరిధిలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏనుగు గాంధీ నేతృత్వంలో ప్రజాపక్షం చందాల చేర్పింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం జిల్లా ఇంచార్జి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆయా ప్రాంతాల సిపిఐ బాధ్యులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలే ఎస్‌డబ్ల్యూఎఫ్ విధానం





**-హక్కులు, సౌకర్యాల కోసం బహుముఖ పోరాటాలు**
**-ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభలో పాలడుగు భాస్కర్**

**ప్రజాపక్షం/ఖమ్మం :** కార్మిక వర్గం ఐక్య పోరాటాలే ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ విధానమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్టిసిలో కార్మిక వర్గానికి నష్టం కలిగించే యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని ఐఎంఎ హాల్‌లో జరుగుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాల్గవ రాష్ట్ర మహాసభలో రెండవ రోజు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఆర్టిసి సమ్మెలో సిఐటియు కార్మికులకు అండగా నిలిచిందన్నారు. ఆర్టిసిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అవుట్‌సోర్సింగ్ విధానాలు ఎలక్ట్రిక్ బస్సులు, పెరిగిన పని భారానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు కార్మిక లోకం సిద్ధం కావాలన్నారు. కార్మికుల సంక్షేమం, వేతనాల పెంపు, పని భారం గురించి ప్రభుత్వం యజమాన్యం ఆలోచించే స్థితిలో లేదన్నారు. భారతదేశ కార్మిక వర్గానికి సుదీర్ఘ, చారిత్రిక పోరాట చరిత్ర ఉందని నిర్బంధాలకు భయపడేది లేదని భాస్కర్ స్పష్టం చేశారు. జులై తొమ్మిదిన జరిగే చారిత్రిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభలో ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్‌వి రమా, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి అర్మొగ్గ నయార్, ఆంధ్రప్రదేశ్ ఎస్‌డబ్ల్యూఎఫ్ కోశాధికారి దివాకర్ తదితరులు ప్రసంగించారు. ఈ మహాసభల్లో పలు తీర్మానాలను ఆమోదించారు. 183 మంది ప్రతినిధులు హాజరై వివిధ రకాల తీర్మానాలపై చర్చల్లో పాల్గొన్నారు. ఈ మహాసభల్లో కళ్యాణం వెంకటేశ్వరరావు, పిట్టల సుధాకర్, లింగమూర్తి, జిల్లా పద్మావతి, గుండు మాధవరావు, గుగ్గిళ్ల రోశయ్య, పగిళ్లపల్లి నర్సింహారావు, గడ్డం వెంకటయ్య, రమేష్, బుగ్గవీటి లింగమూర్తి పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**-డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలి**
**-సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు రూ.100కోట్లు కేటాయించి డ్రైనేజీ రహదారులు అభివృద్ధి చేసి మౌళిక వసతులు కల్పించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యరార బాబు డిమాండ్ చేశారు. ఆదివారం షేక్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సిపిఐ మహాసభలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి వైరా మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీలో చుట్టుప్రక్కల అనేక గ్రామపంచాయతీలను విలీనం చేశారని వైరా పట్టణంతో పాటు విలీన గ్రామాలు సరైన డ్రైనేజీ వ్యవస్త లేక వర్షాకాలంలో వరద రహదారులపై వచ్చి ఇళ్లలోకి వస్తున్నాయని వాటి వలన మురుగు చేరి దోమలు వచ్చి ప్రజలు అనేక రోగాలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారరు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీకి సరిపడా రహదారులు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ వర్కర్లకు నెలనెలా జీతాలు రాక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని నెల నెల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ బం ఉన్న వార్డుల్లో పోటీ చేసి సత్తా చాలాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైరా పట్టణ సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.ఈ మహాసభలో సిపిఐ వైరా మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, మూట కొండ, రామకృష్ణ, గారపాటి అశోక్, మోర్ శ్రీనివాసరావు, మోర్ ప్రభాకర్, మోరు నాని, రాయి రవి తదితరులు పాల్గొన్నారు. నూతన పట్టణ కార్యదర్శిగా మిట్టపల్లి రాఘవరావు, పట్టణ సహాయ కార్యదర్శిగా గారపాటి అశోక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**-కార్మిక ఐక్యతతోనే సమస్యల పరిష్కారం**



**ప్రజాపక్షం/ఖమ్మం :** కార్మికులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర నాయకులు పేరబోయిన మోహన్‌రావు తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ ఏరియా ఆటో వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పేరబోయిన మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ఉచిత బస్సు కారణంగా ఆటో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన కోరారు. కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎండి ఖాన్, ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్, కోశాధికారిగా కొమ్ము గిరి రాజు, కమిటీ సభ్యులుగా ఎస్‌కె ఖాసీం, మల్సూర్ ఖాన్, రాజేశ్వరరావు, దుస్సా శ్రీను, ఉపేందర్, తాజుద్దీన్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్వంచ కృష్ణ, దేవత్ చిన్ని, రావుల శ్రీనివాసరావు, షకీల్, సోంద్, ఎస్‌కె సలీం, వల్లభి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల సంఘం అధ్యక్షునిగా నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గొర్రెల పెంపకందారుల సహకార సంఘం రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సమావేశంలో రఘునాథపాలెం మండల సంఘం అధ్యక్షులుగా మందా నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని నాగేశ్వరరావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, ఉపేందర్, కోటి తదితరులు పాల్గొన్నారు.